నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
27 జూలై 2026

## జగిత్యాల వైద్యులకు తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డులు




**నవగీతం,జగిత్యాల:** హైదరాబాద్ సోమాజిగూడలోని ది పార్క్ హోటల్‌లో ఘనంగా నిర్వహించిన తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్--2026 కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకు చెందిన పలువురు వైద్యులు ప్రతిష్టాత్మక ఎక్సలెన్స్ అవార్డులను అందుకున్నారు. స్త్రీ రోగ నిపుణులు డాక్టర్. మోర రోజా, డాక్టర్ జి. లత, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మోర సుమన్, దంత వైద్య నిపుణులు డాక్టర్. ప్రవీణ్ చంద్ర, డాక్టర్. గూడూరి హేమంత్ లకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే టి. హరీష్ రావు చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ, ప్రజలు అత్యంత విశ్వసించేది దేవుడిని, వైద్యుడినేనని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో పీపీఈ కిట్లు ధరించి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యులు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ, ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ అనేక మంది వైద్యులు సేవాభావంతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, డాక్టర్ వృత్తిలో లాభనష్టాల కంటే మానవ సేవకే ప్రాధాన్యం ఇవ్వాలని వారు సూచించారు. జగిత్యాలకు చెందిన వైద్యులు రాష్ట్ర స్థాయిలో ఎక్సలెన్స్ అవార్డులు అందుకోవడం జిల్లాకు గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## యువత పోరాటమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి**



**మంచిర్యాల :** యువత పోరాటమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి అని అన్నారు . నీట్ పేపర్ లేకేజీ కి వ్యతిరేకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి నీట్ విద్యార్థులను ఆదుకోవాలని దేశం లోని యువత పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చిందని, ఈ ఉద్యమానికి వేలాది మందిగా తరలి మద్దతు గా నిలిచిందన్నారు ఉద్యమం ఉదృతం కావడం తో కేంద్రం నిరసన కారులతో చర్చలు జరిపి డెడ్ లైన్ పెట్టింది డెడ్ లైన్ కు ముందే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారని తెలిపారు. యువకులు తలుచుకుంటే దేశ రాజాకీయాలె తల క్రిందులు అవుతాయాని టిఆర్పి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి హెచ్చరించారు. సుప్రీం కోర్ట్ సీ.జె.ఐ యువత బద్ధకస్థులు బొద్దింక పురుగుల్లా తయారు అయ్యారు అనే విమర్శలకు కారనంగా ఈ జెంజి ఉద్యమానికి దారి తీసిందని "యూత్ పవర్ ఈస్ నేషనల్ పవర్" యువత తలుచుకుంటే ఏదైనా సాదిస్తారాని ఈ ఉద్యమం ద్వారా తెలిసు కోవాలని ఇకనైనా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ లు బాధ్యత గా పని చేయాలని కోరారు.

## ఫిన్లాండ్ వెళ్లొచ్చిన ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి



**జన్నారం,** విదేశీ విద్య అధ్య యనానికి ఫిన్లాండ్ వెళ్లొచ్చిన ఉపాధ్యా యులతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ నెల 28న మంగళవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో తెలంగాణ విద్యాశాఖ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఫిన్లాండ్‌లో అధ్యయనం చేసిన అక్కడి విద్యా విధానం, అనుభవాలపై జన్నారం మండలం నుండి కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ దాముక కమలాకర్,అక్కపెల్లి గూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ తో సీఎంతో చర్చించనున్నారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన మండలాల్లో జన్నారం మండలం రెండవ స్థానంలో ఉంది. ఈ రెండు పాఠశాలల్లో ప్రైవేటు నుండి ఎక్కువ మంది విద్యార్థులు చేరడమే ఇందుకు కారణమని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బానవత్ రాజేందర్,కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయకుమార్ తో పాటు ఉపాధ్యాయులు ఎంపికైన ఇద్దరు టీచర్లను

## బీసీ బీడీ కార్మిక మహిళల ఆవేదన



**నవగీతం,(కొడిమ్యాల)** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొనాపూర్ గ్రామంలోని బీసీ బీడీ కార్మిక మహిళలు తమకు కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆవేదన వ్యక్తం చేశారు.మహిళల వివరాల ప్రకారం, గత ప్రభుత్వ హయాంలో బీసీ బీడీ కార్మికుల కాలనీ పేరుతో 53 ప్లాట్లు సర్వేయర్ ఎమ్మార్వో ఇళ్ల స్థలాలను కేటాయించి సంబంధిత పత్రాలను అందజేశారు. అయితే అనివార్య కారణాల వల్ల అప్పట్లో ఇళ్ల నిర్మాణం చేపట్టలేకపోయామని తెలిపారు. అనంతరం అధికారులు చూపిన హద్దుల ప్రకారం స్థలాలను గుర్తించి, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామగ్రిని అక్కడికి తరలించినట్లు పేర్కొన్నారు.అయితే కొందరు వ్యక్తులు స్థలాల హద్దులను తొలగించి, నిర్మాణానికి సిద్ధం చేసిన సామగ్రిని చెల్లాచెదురు చేశారని ఆరోపించారు.ఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సంబంధిత పత్రాలను అందించడంతో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించగా, ఆ స్థలంపై అభ్యంతరాలు ఉన్నాయని గ్రామ సర్పంచ్ పనులు నిలిపివేయాలని సూచించినట్లు మహిళలు తెలిపారు.అనుమతులు లేవనే కారణంతో నిర్మాణాన్ని అడ్డుకున్నారని వారు వాపోయారు.2016 సంవత్సరం నుంచి ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలతో పాటు పలువురు ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యను వినిపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని మహిళలు పేర్కొన్నారు.గతంలో అప్పటి ఎమ్మెల్యే, ఆర్డీఓ, ఎమ్మార్వో తదితర అధికారులు స్థలాన్ని బీసీ బీడీ కార్మికుల కాలనీగా గుర్తించి, ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పత్రాలు అందినా నిర్మాణ పనులు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,"ఊరిలో ఉండాలంటే ఇల్లు లేదు.. అడవిలో చేను లేదు..మా వంటి పేద బీడీ కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం, అధికారులు న్యాయం చేసి ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలి" అని బీసీ బీడీ కార్మిక మహిళలు విజ్ఞప్తి చేశారు.


## బీజేపీ మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సమస్యలపై వినతిపత్రం అందజేత



**నవగీతం,తల్లడ:** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని భారతీయ జనతా పార్టీ మండల కిసాన్ మోర్చా నాయకులు కలిసి రైతుల పలు సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తల్లాడ మండలంలోని సిరిపురం ఆయకట్టుకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని, అన్నారుగూడెం--గోపాలపేట క్లస్టర్‌కు పూర్తిస్థాయి వ్యవసాయ విస్తరణ అధికారి ను నియమించాలని, అలాగే రైతులకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా మండలానికి అవసరమైన వ్యవసాయ శాఖ అధికారులను పూర్తి స్థాయిలో కేటాయించాలని కోరారు. అదేవిధంగా, బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు పొందిన రైతులు బంగారు తాకట్టు రుణాలను రెన్యూవల్ చేసుకునే సమయంలో మొత్తం రుణం చెల్లించి మాత్రమే తిరిగి తీసుకోవాలనే నిబంధనను తొలగించాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.సిరిపురం మేజర్ కాలువను సీతారామ ప్రాజెక్టులో విలీనం చేసి ఆధునీకరిస్తున్న పనుల వల్ల నష్టపోయిన రైతుల పొలాలు, ఇండ్లకు తక్షణమే తగిన నష్టపరిహారం చెల్లించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అన్నారుగూడెం--మల్లారం గ్రామాల మధ్య కాలువ వెళ్తున్న ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా రక్షణ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

రైతుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు, నాయకులు ఆపతి వెంకట రామారావు, పెరిక కిరణ్ కుమార్, రాయల రమేష్, చల్లా వెంకట్, గొర్ల మోహన్ రెడ్డి, వేముల వెంకటనారాయణతో పాటు మండలంలోని పలువురు రైతులు పాల్గొని మంత్రి కి వినతిపత్రం సమర్పించారు.

## తల్లాడలో 'సోలార్' భారం.. సబ్సిడీ ఇవ్వాలంటున్న అన్నదాతలు



**నవగీతం,(?తల్లాడ ప్రతినిధి)** మండలంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యమవడం ఒకవైపు, కోతుల బెడద మరోవైపు రైతాంగాన్ని తీవ్రంగా వేధిస్తోంది. ప్రతికూల పరిస్థితుల్లోనూ సాగు చేసిన పత్తి, పెసర, మినుము, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలను రక్షించుకోవడానికి వేల రూపాయలు వెచ్చించి పొలాల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ వేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రస్తుతం పంటలు చేతికి రావాలంటే సోలార్ ఫెన్సింగ్ ఒక్కటే మార్గంగా మారిందని, లేకపోతే ఏ క్షణంలో కోతుల గుంపులు వచ్చి పంటను నాశనం చేస్తాయోనని ఆందోళన చెందుతున్నామని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?ఒకవైపు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగి సాగు వ్యయం భారంగా మారగా, దానికి తోడు సోలార్ ఫెన్సింగ్ కోసం అదనంగా వేల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడం వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని అన్నదాతలు వాపోతున్నారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా సోలార్ ఫెన్సింగ్‌పై క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి సబ్సిడీని అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కోతుల దాడి నుంచి పంటలను రక్షించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, తగిన కార్యాచరణ చేపట్టాలని మండల రైతాంగం కోరుతోంది.

## తల్లాడ లో మంత్రి తుమ్మల విస్తృత పర్యటన

దివంగత రఘుపతి రెడ్డి కుటుంబానికి పరామర్శ



**నవగీతం,(తల్లాడ):** ఆదివారం తల్లాడలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారు విస్తృత పర్యటన చేశారు పర్యటనలో భాగంగా తల్లాడ పట్టణానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారు ఇటీవల మరణించగ ఆదివారం మంత్రి రఘుపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు రఘుపతి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిల్లుపాడు గ్రామం లో జక్కంపూడి కృష్ణమూర్తి ప్రేమలత దంపతుల రెండో వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా మొదట మెగా హెల్త్ క్యాంపు రక్తాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లుపాడు గ్రామానికి జక్కంపూడి కృష్ణమూర్తి చేసిన సేవలను కొనియాడారు. కీర్తిశేషులు జక్కంపూడి కృష్ణమూర్తి బిల్లిపాడు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారన్నారు ఇంత పెద్ద మెగా హెల్త్ క్యాంపు ప్రోగ్రాం ఏర్పాటు చేసిన కుమారులు జక్కంపూడి కిషోర్ రాము ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ గారు మాట్లాడుతూ దివంగత జక్కంపూడి కృష్ణమూర్తిగారు ప్రజాసేవ ధ్యేయంగా ముందుకు సాగారన్నారు. ఎప్పుడు తన స్వలాభం చూసుకోకుండా ప్రజల సంక్షేమశీ కోసమే పాటుపడేవారన్నారు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇంత పెద్ద మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన కుమారులు జక్కంపూడి కిషోర్ రాముల ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి స్థానిక బిల్లుపాడు సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తల్లాడ మండలం ముఖ్య నాయకులు అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు, మహిళలు అనుబంధ సంఘాల నాయకులు వృద్ధులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## వైభవంగా ముక్కపోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవం



**నవగీతం,(తల్లడ ప్రతినిధి)** అన్నారుగూడెం ఇండస్ట్రియల్ ఏరియాలో 2017 డిసెంబర్ మాసంలో బిటి రోడ్డుపై స్వయంభూగా వెలిసిన శ్రీ ముక్కపోచమ్మ అమ్మవారి సంవత్సర బోనాల పండుగను ఆదివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో నిర్వహించారు. ప్రతి ఏటా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ సంవత్సరం కూడా అన్నారగూడెం మరియు నరసింహారావుపేట గ్రామాల ప్రజలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు.

?సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ మహిళలు, రైతులు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని ఆలయానికి తరలివచ్చారు. మంగళవాయిద్యాలు, దప్పుల దరువులు మరియు భక్తుల జయజయధ్వనుల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలంతో, భక్తిపరవశంతో మైమరిచిపోయింది.

## భీంగల్ లో జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం..



నవగీతం, (భీంగల్ ప్రతినిధి ) నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు'ను ఆదివారం ప్రారంభించారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, నిజామాబాద్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ తంగిరాల మాధవీ దేవి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి న్యాయస్థానాన్ని ప్రారంభించారు.

**త్వరితగతిన సేవలు..**

జస్టిస్ మాధవీ దేవి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు, వ్యాజ్యదారులకు వేగవంతమైన, సులువైన న్యాయసేవలు అందించేందుకు స్థానికంగా కోర్టుల ఏర్పాటు ఎంతో దోహదపడుతుందన్నారు.భీంగల్ పరిసర ప్రాంతాల ప్రజలు ఇకపై కోర్టు పనుల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, దీనివల్ల సమయంతో పాటు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ?ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి, జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవీఎన్? భరత లక్ష్మి, ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ చందర్, న్యాయవాదులు చైతన్య, సూర బార్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

